క్లుప్తంగా

సీసీరోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

భువనగిరి రూరల్ : మండలంలోని బొల్లెపల్లి గ్రామంలో రూ.10 లక్షలతో చేపట్టిన సీసీరోడ్డు నిర్మాణ పనులను బుధవారం ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ గడ్డమీది చంద్రకళ వీరస్వామి, మాజీ సర్పంచ్ మద్ది బుచ్చిరెడ్డి, పంచాయతీరాజ్ ఏఈ ప్రసాద్ పాల్గొన్నారు.

సీసీ కెమెరాలు ప్రారంభం

మోటకొండూర్: మండలంలోని అమ్మనబోలు గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గ్రామానికి చెందిన సింగిల్ విండో డైరెక్టర్ బీస కృష్ణంరాజు గౌడ్ ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర రావు, బబ్బూరి కృష్ణమూర్తి, పోలపల్లి జ్యోతిలక్ష్మి, నాయిని రామచంద్రారెడ్డి, ఎర్ర మల్లేష్, శిగ స్వామి, కృష్ణ, కోట్ల నర్సయ్య, పన్నాల నర్సిరెడ్డి, ఆంజనేయులు పాల్గొన్నారు.

విద్యార్థినులకు సైకిళ్ల పంపిణీ

భువనగిరి రూరల్ : మండలంలోని రాయగిరి ఉన్నత పాఠశాల విద్యార్థినులకు బుధవారం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో సైకిళ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షుడు పడమటి జగన్‌మోహన్‌రెడ్డి, రోటరీ క్లబ్ సెక్రెటరీ పలుగుల ఆగేశ్వర్‌రావు, కోశాధికారి నేమూరి అశోక్ కుమార్, ఉపాధ్యాయులు బోరెడ్డి రంగయ్య, రోటరీ క్లబ్ సభ్యులు సత్యనారాయణ, కరుణాకర్ పాల్గొన్నారు.

పరీక్ష ప్యాడ్‌లు అందజేత

వలిగొండ : మండలంలోని రెడ్లరేపాక, పహిల్వాన్ పురంలోని ప్రభుత్వ పాఠశాలలోని 10 వ తరగతి విద్యార్థులకు నల్లగొండలోని ఇమ్‌ప్యాక్ట్ ఫౌండేషన్ సర్టిఫైడ్ ట్రెయినర్ దేశిరెడ్డి వెంకట్ రెడ్డి సహకారంతో బుధవారం పరీక్ష ప్యాడ్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గంగదారి భిక్షపతి, ధనలక్ష్మి, వరమ్మ, గురుప్రసాద్, కృష్ణ మూర్తి, విమల అండాలు, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

లింగయ్య ఆశయ సాధనకు కృషిచేయాలి

సంస్థాన్ నారాయణపురం: సీపీఎం నాయకుడు కుక్కల లింగయ్య ఆశయ సాధనకు కృషి చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి జహంగీర్ అన్నారు. మండలంలోని వావిళ్లపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన కుక్కల లింగయ్య స్థూపాన్ని బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాటూరి బాలరాజు, దోనూరి నర్సిరెడ్డి, గుంటోజు శ్రీనివాస్‌చారి, చింతకాయల నర్సింహ పాల్గొన్నారు.

ప్రణాళికతో చదవాలి

భువనగిరి రూరల్ : ప్రణాళికతో చదివి ఉత్తీర్ణత సాధించాలని మోటివేటర్ పూర్ణ శశికాంత్ అన్నారు. మండలంలోని బొల్లెపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం పదవ తరగతి విద్యార్థులకు మోటివేషన్ క్లాసు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పేరెంట్స్ కమిటీ అధ్యక్షుడు నర్సయ్య, ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయుడు రాంబాబు, ఉపాధ్యాయులు విజయేందర్ రెడ్డి, స్వామి, పద్మలత, మున్ని తదితరులు పాల్గొన్నారు.

నెగ్గిన అవిశ్వాసం



ఓటింగ్‌లో పాల్గొన్న డైరెక్టర్లు

గుండాల: మండల కేంద్రంలోని గుండాల గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధవారం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు మైస అధ్యక్షుడు బాలకృష్ణపై అవిశ్వాసం నిర్వహించారు. 9 మంది డైరెక్టర్లకుగాను ఏడుగురు డైరెక్టర్లు అనుకూలంగా ఓటు వేయడంతో అవిశ్వాసం నెగ్గింది. దీంతో బాలకృష్ణ అధ్యక్ష పదవి కోల్పోయాడు. కాగా.. గత మూడేళ్లుగా బాలకృష్ణ అధ్యక్షుడిగా ఉంటూ సమావేశాలు నిర్వహించకపోవడం, చెరువులు, కుంటల్లో చేపలను అక్రమంగా అమ్ముకున్నాడని ఆరోపిస్తూ అవిశ్వాసం పెట్టాలని సంఘం డైరెక్టర్లు ఈనెల 16న జిల్లా మత్స్యశాఖ అధికారి రాజారాంకు వినతిపత్రం అందజేసిన నేపథ్యంలో అవిశ్వాసం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి రాజారాం, ఫీల్డ్ ఆఫీసర్లు రవినాయక్, నర్సింహులు, డైరెక్టర్లు నల్ల యాదయ్య, ఆంజనేయులు, సురేష్, మధు, నాగ సుబ్రమణ్యం, వెంకటేశం, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణ పనుల పరిశీలన

మోత్కూరు: పట్టణ కేంద్రంలో చేపట్టిన రోడ్డు విస్తరణ పనులను బుధవారం మున్సిపల్ కమిషనర్ సి.శ్రీకాంత్ పరిశీలించారు. రోడ్డుకు ఇరువైపులా విద్యుత్ స్తంభాలు పాతేందుకు వేస్తున్న మార్కింగ్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డుకు ఇరువైపుల ఉన్న ఇళ్ల యజమానులు త్వరగా భవన నిర్మాణాలు తొలగించుకోవాలన్నారు. ఆయన వెంట పలువురు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఐస్‌క్రీమ్ ఫ్యాక్టరీ సీజ్

ఆలేరురూరల్ : ప్రభుత్వ అనుమతులు లేకుండా ఐస్‌క్రీమ్ ఫ్యాక్టరీని బుధవారం సీజ్ చేసి, యజమానిపై కేసు నమోదు చేసినట్లు ఆలేరు ఎస్ఐ వెంకటశ్రీను తెలిపారు. ఆలేరు పట్టణ కేంద్రంలోని గెస్ట్‌హౌజ్ పక్కన ఐస్‌క్రీమ్ తయారీ చేస్తున్నారన్న సమాచారం మేరకు దాడి చేశామని తెలిపారు. నాణ్యత ప్రమాణాలు పాటించకుండా ఐస్‌క్రీమ్ తయారు చేస్తున్న ఫ్యాక్టరీ యజమాని ఎండి.చాంద్ మియాపై కేసు నమోదు చేశామని తెలిపారు.

పాఠశాలల్లో జాతీయ సైన్స్ దినోత్సవం



భువనగిరి : కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో సైన్స్ పరికరాలను చూపుతున్న విద్యార్థులు



యాదగిరిగుట్ట రూరల్ : పెద్దకందుకూరు జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఉపాధ్యాయులు

భువనగిరి : పట్టణంలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు డయాలసిస్ యంత్రం, మైక్రోస్కోప్, సోలార్ ప్లాంట్, చంద్రయాన్-3 ప్రాజెక్టు ఎగ్జిబిట్స్‌ను ప్రదర్శించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ అఖిల, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

దేదీప్య పాఠశాలలో..

పట్టణంలోని దేదిప్య పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ శేషగిరిరావు, డైరెక్టర్ రంగారావు, ఉపాధ్యాయులు రూప, రమ్య, శంకర్, జ్యోతి, వీరు తదితరులు పాల్గొన్నారు.

దివ్యబాల పాఠశాలలో..

భువనగిరి రూరల్ : మండలంలోని అనాజీపురం దివ్యబాల విద్యాలయంలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకుడు కాటరాజులు, కరస్పాండెంట్ కాట చిన్నప్ప , ప్రిన్సిపల్ హరికృష్ణ, ప్రభాకర్, మర్యాదాస్, మందుల శ్రీనివాస్, నరేష్ కుమార్, సుందరి, రాము, మహేశ్వరి, జ్యోతి పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలలో..

మండలంలోని అనంతారం గురుకుల పాఠశాలలో బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు కార్యక్రమంలో ఇందిరా ప్రియదర్శిని ప్రభుత్వ కళాశాల ప్రొఫెసర్ కర్లి గీతాంజలి, హైకోర్టు అడ్వకేట్ మిడె అరుణ్‌కుమార్, గురుకుల ప్రధానాచార్యులు పి.వెంకటేశ్వర్‌రెడ్డి, ఏటిపి మెగా మేడమ్, డిడబ్ల్యూ రజిత, సైన్స్ ఉపాధ్యాయులు శ్రీవాణి, అనురాధ, శ్రీలత, రోసినార, అమ్రిన్, కళ్యాణి, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని పెద్దకందుకూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు హరిశంకర్, ఉపాధ్యాయులు సునీత, క్రిష్టారెడ్డి, సుందర్‌రాజు, శ్రీనివాస్ రెడ్డి, అండాలు, గౌరిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ : మండలకేంద్రంలోని గాయత్రి , మాంటిస్సోరి పాఠశాలలో బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా గాంధీ గ్లోబల్ రాష్ట్ర కార్యదర్శి యానాల ప్రభాకర్ రెడ్డి సైన్స్ ఉపాధ్యాయురాళ్లను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కొండూరు బాలరాజు, వెంకట్ రెడ్డి, థామస్,అనురాధ, అబ్రహం, మురళీధర్ రెడ్డి, భిక్షపతి, అనూప్ పాల్గొన్నారు.

రామన్నపేట : మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీవీ రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమాల్లో పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : పట్టణంలోని ట్రినిటీ, దీప్తి, కస్తూర్బా గాంధీ పాఠశాలల్లో, మండలంలోని కొయ్యలగూడెంలోని ప్రగతి స్కూల్‌లో బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ట్రినిటీ స్కూల్ నిర్వహించిన వేడుకల్లో మహాత్మా గాంధీ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ వై.ప్రశాంతిరెడ్డి, కస్తూరిబా పాఠశాలలో నిర్వహించిన వేడుకల్లో సైంటిస్ట్ శేఖర్‌రెడ్డిలు పాల్గొని విద్యార్థుల సైన్స్ ప్రదర్శనలను పరిశీలించారు. కార్యక్రమాల్లో సంఖ్యా శాస్త్రవేత్త ఏనుగుల వెంకట్‌రెడ్డి, యానాల ప్రభాకర్‌రెడ్డి, కేవీబీ.కృష్ణారావు, డాక్టర్ ఉజ్జిని మంజుల, భవానీ, శ్రీనివాస్, శరణ్యారెడ్డి, సయ్యద్, పాలకుర్ల మురళి పాల్గొన్నారు.

రాజాపేట : మండలంలోని పలు పాఠశాలల్లో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీవీ రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులు వివిధ రకాల సైన్స్‌ఫేర్ నిర్వహించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్‌డేను బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాస రచన, పెయింటింగ్, క్విజ్ పోటీలతో పాటు ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జ్ హెచ్ఎం శ్రీధర్ రావు, ఉపాధ్యాయులు శ్రావణ్‌కుమార్, హరిత, సునిత, రాజు, పాండురంగం పాల్గొన్నారు.

గుండాల: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీవీ రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పాఠశాలలో సైన్స్ ఎగ్జిబిషన్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జ్ హెచ్ఎం మెర్సిగ్రేస్, ఉపాధ్యాయులు హరిత, భాగ్యలక్ష్మి, స్వప్న, జగన్, మహేష్, సీఆర్పీ లింగయ్య పాల్గొన్నారు.

మోత్కూరు: మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని అక్షర పాఠశాలలో బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవంతో పాటు పాఠశాల వార్షికోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఐటీ ఒలంపియాడ్ పరీక్షలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు మెడల్స్ అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు ఎం.రాజిరెడ్డి, శివాని పాల్గొన్నారు.

పాటిమట్లలో..

మండలంలోని పాటిమట్ల ఉన్నత పాఠశాలలో సైన్స్ డే వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ హెచ్ఎం ఎం.లింగమల్లు, ఉపాధ్యాయులు స్వప్న, నాగలక్ష్మి, వీరాచారి, కృష్ణ, నరేష్, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

బొమ్మలరామారం: మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో బుధవారం జాతీయ సైన్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. మర్యాల జెడ్పీ హైస్కూల్‌లో సీవీ రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నిర్మలజ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

తుర్కపల్లి : మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్‌లో బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, ఉపేందర్‌రావు, వెంకటాచారి, జరీనా భాను బేగం, శ్రీనివాసచారి తదితరులు పాల్గొన్నారు.



బొమ్మలరామారం: మర్యాల హైస్కూల్ విద్యార్థుల ప్రదర్శనలను పరిశీలిస్తున్న ఉపాధ్యాయులు



రాజాపేట : నెమిల జెడ్పీ ఉన్నత పాఠశాలలో ..



మోత్కూరు : పాటిమట్లలో..



గుండాల : జెడ్పీ ఉన్నత పాఠశాలలో..

బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడిగా శ్యామ్‌సుందర్ రెడ్డి

భువనగిరి : బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడిగా జిన్నెంపల్లి శ్యాంసుందర్‌రెడ్డిని నియమిస్తూ ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా శ్యామ్‌సుందర్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఒక్కటే



మాట్లాడుతున్న కొలుపుల అమరేందర్

భువనగిరి: బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఒక్కటేనని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కోల్పుల అమరేందర్ అన్నారు. బుధవారం పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్, బీజేపీలు భువనగిరి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక సమయంలో ఆ రెండు పార్టీలు ఒక్కటేనని నిరూపించాయన్నారు. ఎన్ని కుట్రలు చేసిన బీఆర్ఎస్ ప్రజల కోసం పనిచేస్తుందన్నారు. ప్రజలు అన్ని విషయాలను గమనిస్తున్నారన్నారు. ఈ సమావేశంలో మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జడల అమరేందర్, పార్టీ పట్టణ కమిటీ అధ్యక్షుడు ఏవీ కిరణ్‌కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ అంజనేయులు, నాయకులు పెంట నర్సింహ, మండల కమిటి అధ్యక్షుడు జనగాం పాండు, పట్టణ కమిటీ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్‌రెడ్డి, ఇట్టబోయిన గోపాల్, చౌదరి చెన్న మహేష్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ కార్యాలయం ఎదుట రైతుల ధర్నా

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని పుట్టపాక గ్రామానికి చెందిన కొంత మంది రైతులు సంస్థాన్ నారాయణపురం విద్యుత్ కార్యాలయం ఎదుట బుధవారం ధర్నా చేశారు. మోటారుకు విద్యుత్ కనెక్షన్, స్తంభాల ఏర్పాటు కోసం డబ్బులు ఇస్తే ఒక రకంగా ఎస్టిమేషన్.. ఇవ్వకుంటే ఒక రకంగా ఎస్టిమేషన్ వేస్తున్నారని రైతులు ఆరోపించారు. కార్యక్రమంలో రైతులు సుక్క మారయ్య, బరగాల మునలయ్య, పెద్ద ముత్తయ్య, చిన్న ముత్తయ్య, రాములు, సత్తయ్య, సంతోష, ఎల్లయ్య, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

టైలర్స్‌ను అన్నివిధాలుగా ఆదుకుంటాం



ఆలేరురూరల్ : సమావేశంలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



చౌటుప్పల్ : కేక్ కట్ చేస్తున్న టైలర్స్ అసోసియేషన్ ప్రతినిధులు

ఆలేరురూరల్ : టైలర్స్‌ను ఆదుకుంటామని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. పట్టణ కేంద్రంలోని బీసీ కాలనీలో బుధవారం టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో టైలర్స్ డేను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మారిన ఫ్యాషన్ ప్రపంచంలో దర్జీల పరిస్థితి దయనీయంగా మారిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే పేదలకు న్యాయం జరుగుతుందన్నారు. ఆరు గ్యారంటీ పథకాలలో నాలుగు గ్యారంటీలను అందించామని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సబ్సిడీ రుణాలు అందజేసి చేతు వృత్తులకు చేతినిండా ఉపాధి అవకాశాలు లభించే విధంగా ప్రోత్సహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అశోక్, నీలం పద్మ, ఎగ్గిడి శ్రీశైలం, వెంకటేశ్వర్లు, ఎజాజ్, శ్రీనివాస్‌రెడ్డి, టైలర్స్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలో జెన్స్ అండ్ లేడీస్ టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం టైలర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మారం సంగమేశ్వర్, వెంకటేశ్వర్లు, కనకయ్య, పరమేష్, దశరథ, శ్రీనివాస్, రమేష్ పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలో మేరు సంఘం ఆధ్వర్యంలో బుధవారం అంతర్జాతీయ టైలర్స్ డే ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మేరు సంఘం జిల్లా కార్యదర్శి కొగూరి శ్రావణ్‌కుమార్, పలువురు మేరు సంఘం నాయకులు పాల్గొన్నారు.

రామన్నపేట : మండల కేంద్రంలో బుధవారం టైలర్స్‌డే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు టైలర్స్ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐ ఎస్.వెంకటేశ్వర్లు, ఎస్ఐ పి.మల్లయ్య, పున్న జగన్మోహన్, సాల్వేరు అశోక్, అప్పం లక్ష్మీనర్సు, టైలర్ అసోసియేషన్ నాయకులు ఎండీ నజీర్, సంగిశెట్టి వేణుగోపాల్, షేక్ షబ్బీర్, పిట్టల శ్రీను, ఎండీ అతిక్ బాబా, ఏలూరి రవి, చెరుకు సాయికుమార్, ఎండీ తబ్రేజ్ కిషన్, ఏలూరి కుమార్ పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులుగా..

ఆత్మకూరు(ఎం): మండలంలోని కూరెల్ల గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు కట్టా రమేష్, ఉపాధ్యాయులు గనగాని సత్తయ్య, బొడిగె భిక్షం, మల్లేశం పాల్గొన్నారు.

మోటకొండూర్: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్వపరి పాలన దినోవత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కేతిరెడ్డి రఘురాం రెడ్డి, దానయ్య, ప్రభాకర్‌రెడ్డి, సత్యనారాయణ, వినోద్‌కుమార్, విశ్వరూపం, శ్రీను, కృష్ణయ్య, పురుషోత్తం, కరుణాకర్, రఫీక్ పాల్గొన్నారు.

గుండాల: మండలంలోని వెల్మజాల జెడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా, అధికారులుగా, ప్రజాప్రతినిధులుగా వ్యవహరించి ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో హెచ్ఎం కె.యాదగిరి, ఉపాధ్యాయులు బాలరాజు, గీత, దామోదర్, నర్సిరెడ్డి, శ్రీధర్, సంతోష, నాగలక్ష్మి, దీప్తి తదితరులు పాల్గొన్నారు.



ఆత్మకూరు(ఎం): స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు



అడ్డగూడురు : కోటమర్తి ప్రాథమిక పాఠశాలలో..

అడ్డగూడూరు : మండల పరిధిలోని కోటమర్తి ప్రాథమిక పాఠశాలలో బుధవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా , అధికారులుగా, ప్రజాప్రతినిధులు అలరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, రామ్ చంద్రా రెడ్డి, ఉపాధ్యాయులు రమేష్ పాల్గొన్నారు.



మోటకొండూర్ : స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు



గుండాల: వెల్మజాల జెడ్పీ ఉన్నత పాఠశాలలో..

మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ల ఎన్నిక ఇలా సాగింది..



మాట్లాడుతున్న స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జయశ్రీ



చైర్మన్ ఎన్నికకు చేయి ఎత్తి మద్దతు తెలుపుతున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్ రెడ్డి



విజయ సంకేతం చూపిస్తున్న బీజేపీ కౌన్సిలర్లు



వైస్ చైర్మన్ ఎన్నికకు మద్దతుగా చేతులు ఎత్తిన బీజేపీ కౌన్సిలర్లు



ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి తో కలిసి వస్తున్న కాంగ్రెస్ కౌన్సిలర్లు

రైతులు సకాలంలో రుణాలు చెల్లించాలి



సమావేశంలో మాట్లాడుతున్న రైతు సేవా సహకార సంఘం చైర్మన్ అశోక్ రెడ్డి

మోత్కూరు: రైతు సేవా సహకార సంఘంలో రైతులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి సంఘం అభివృద్ధికి తోడ్పడాలని ఆ సంఘం చైర్మన్ కంచర్ల అశోక్ రెడ్డి కోరారు. మోత్కూరు రైతు సేవా సహకార సంఘం కార్యాలయంలో బుధవారం సంఘం కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తీసుకున్న రుణాలకు వడ్డీలు చెల్లించి రెన్యూవల్ చేసుకోవచ్చని, వాయిదా మీరిన అప్పులను చెల్లించాలన్నారు. సమావేశంలో వైస్ చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, డైరెక్టర్లు పురుగుల మల్లయ్య, గుర్రం లక్ష్మీనర్సింహారెడ్డి, ముత్తయ్య, సామ పద్మారెడ్డి, దేవసరి రాములు, బండ పద్మ, బుశిపాక సుజాత, స్వామి, సంఘం సీఈవో కె.వరలక్ష్మి పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు



కలశస్థాపన పూజలో పాల్గొన్న భక్తులు

రామన్నపేట : మండలంలోని సిరిపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ శివభక్త మార్కండేయ స్వామి దేవాలయంలో బుధవారం విగ్రహ ప్రతిష్ఠాపన పూజలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. జాలా రామ్మూర్తి అర్చకబృందం ఆధ్వర్యంలో గణపతి, పుణ్యాహవాచనం, మండపారాధన పూజలు, మూలమంత్ర హోమాలు, ధాన్యాధి, ఫల, పుష్ప, కనక, శయ్యాధివాస పూజలను నిర్వహించారు. కార్యక్రమంలో నిర్మాణ, దేవాలయకమిటీ చైర్మన్లు గుండు రాములు, విశ్వనాధం, ఎంపీటీసీ బడుగు రమేష్, ఆలయ కమిటీసభ్యులు అప్పం లక్ష్మీనర్సు, పున్న జగన్మోహన్, అప్పం రామేశ్వరం, నర్సింహ, జెల్ల శ్రీనివాస్, పున్న వెంకటేష్, భాస్కర్, భారత మృత్యుంజయ, యాదగిరి, సత్యనారాయణ, చక్రపాణి, శ్రీనాధం, శ్రీనివాసులు సత్తయ్య, రామలింగం, వెంకటేశం, పున్న వేణు, నాగమల్లేశ్వర్ రావు, లక్ష్మణ్, యాదగిరి పాల్గొన్నారు.

కిరాణ దుకాణంలో చోరీ

ఆత్మకూరు(ఎం): గుర్తుతెలియని వ్యక్తులు కిరాణ దుకాణంలో చోరీకి పాల్పడ్డారు. ఈ ఘటన ఆత్మకూర్(ఎం) మండల కేంద్రంలో బుధవారం వెలుగులోకి వచ్చింది. మండల కేంద్రంలోని రామ్ నగర్ కాలనీకి చెందిన పైళ్ల దామోదర్ రెడ్డి మంగళవారం రాత్రి కిరాణ దుకాణం మూసి వేసి పక్కనే నివాసం ఉంటున్న ఇంటిలో పడుకున్నారు. బుధవారం ఉదయం కిరాణ దుకాణం తెరువడానికి వెళ్లి చూసే సరికి తలుపులకు వేసిన తాళం కట్ చేసినట్లుగా ఉంది. దుకాణం లోపలి తలుపులు తెరిచి ఉండటంతో పాటు చిట్టి డబ్బుల కోసం కౌంటర్‌లో ఉంచిన రూ. 60వేల నగదు కనిపించలేదు.. దీంతో చోరీ జరిగినట్లు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. ఎస్ఐ దొమ్మేటి నాగరాజు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. క్లూస్ టీం సిబ్బందిని రప్పించి ఆధారాలు సేకరించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

గిరిజనులకు మార్గదర్శి సంత్ సేవాలాల్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

సంస్థాన్ నారాయణపురం : గిరిజనులకు మార్గదర్శి సంత్ సేవాలాల్ మహారాజ్ అని ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొని సంత్ సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం మాయ మాటలు చెప్పి ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. బంజారా భవనం నిర్మిస్తామన్నారు. అథ్లెటిక్‌లో ప్రతిభ చూపించిన కస్తూరిబాగాంధీ గురుకుల విద్యాలయం విద్యార్థిని సభావత్ రాజేశ్వరికి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ తరఫున రూ.25వేల చెక్కును అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీలు ఉమాదేవి ప్రేమ్‌చందర్‌రెడ్డి, తాడురి వెంకట్‌రెడ్డి, నాంపల్లి జెడ్పీటీసీ వెంకటేశ్వర్‌రెడ్డి, తహసీల్దార్ కృష్ణ, ఎంపీడీఓ ప్రమోద్‌కుమార్, ప్రవీణ్‌నాయక్, భిక్షపతి, బుజ్జి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

గ్రామాల్లో హెల్త్ సర్వే

ఆత్మకూరు(ఎం): మండలంలోని రాఘవాపురం, కప్రాయపల్లి, రహీంఖాన్‌పేటలో ఆరో విడతలో భాగంగా నేషనల్ ఫ్యామిలీ హెల్త్ సర్వే చేపట్టారు. ఈమేరకు బుధవారం రహీంఖాన్‌పేటలో సర్వే నిర్వహించి, కుటుంబ సభ్యుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. కార్యక్రమంలో సర్వే బృందం సభ్యులు బాలరాజు, ఆంజనేయులు, రమేష్, ఆశ కార్యకర్త కావ్య పాల్గొన్నారు.